తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.42 వేల పరిహారం చెల్లించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, ఎన్.నాగభూషణం

విశాలాంధ్ర-రాజాం : సిపిఐ రాజాం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు కోట అప్పన్న ఎన్.నాగభూషణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోంచింగ్ తుఫాన్ వల్ల వర్షాభావంతో రైతులు నష్టపోయారని తుఫాన్ కారణంగా రైతు కష్టపడి పండించిన పంట పూర్తిగా దెబ్బతిన్న అన్నారు తుఫాను సమాచారం ముందుగానే వాతావరణ శాఖ తెలియజేసిన ప్రభుత్వం ముందస్తుచర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందని రైతును నట్టేట ముంచిందని విమర్శించారు ఇప్పటికే ఎకరాకు 30 వేల నుండి 40 వేల వరకు పెట్టుబడులు పెట్టారని ఎంత నష్టం జరిగినా పూర్తి పరిహారం చెల్లించేవిధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఇప్పటికీ నీటి మునిగిన వరి ధాన్యం, రంగు మారిన ధాన్యం, తడిచిన ధాన్యం, తేమశాతంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేయాలని వారు కోరారు అలాగే రాజాం మార్కెట్లో ఉపాధి పొందుతున్న కార్మికులకు బ్యాంకు రుణాలు ఆదుకోవాలని ట్రాఫిక్ సమస్య నివారించాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, ఎస్.కనకరాజు, సీపీఐ నాయకులు వై. కృష్ణ, ఎం. గంగారాం, అప్పారావు, ఏ.సంగమ్మ ఏఐఎస్ఎఫ్ రాజాం కన్వీనర్ బి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు

విశాలాంధ్ర-వేపాడ : మీచౌంగ్ తుఫాను ప్రభావం వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కమిటీ సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు పిలుపునిచ్చారు. మండలంలోని ఎం. సింగవరం గ్రామంలో తుఫాను ప్రభావానికి గురైన వరిచేలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన వరి ధాన్యం రంగు మారినా, మొలకెత్తినా ధాన్యము ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి తీసుకోవాలని, అలాగే ప్రతి రైతుకు ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని, అలాగే వాణిజ్య పంటలు నష్టపోయిన రైతుకు రూ.75వేలు, ఉద్యానవన పంటలకు ఎకరాకి రూ.1 లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా చేసి అధికారులు వరి ఎంత మేరా నష్టం వాటిల్లిందో పూర్తిగా సర్వే చేసి దర్యాప్తు చేయాలని ప్రతి రైతుకు నష్టపరిహారం అందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.కావున సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టబోయే ధర్నాలో మండల రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొవాని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్రకు కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సంఘీభావం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్రకు కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు, సంఘీభావం తెలియజేయడంతో పాటు ఘనంగా ఎమ్మెల్సీ రఘు రాజుని సన్మానించి ఎమ్మెల్సీతో పాదయాత్రలో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ అభివృద్ధి విప్లవం కొనసాగేందుకు మడం తిప్పని యోధుడు, మాటతప్పని నిజమైన ప్రజానాయకుడైన జగన్ ఒక్కరే కావాలని . . . జనం కోసం అన్న మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. మళ్ళీ మన రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో తాను తన నివాసం బొడ్డవర నుండి తిరుమలకు సుమారు 820 కిలోమీటర్లు 43 రోజులపాటు కాలినడకన వస్తాననే సంకల్పంతో ఈనెల తే. 08.11.2023ది బుధవారం మధ్యాహ్నం 3:00 గంటలకు బొడ్డవర నుండి బయలుదేరి తిరుమలకు కాలినడకన వెళుతున్నట్లు తెలిపారు. గడిచిన నాలు గున్నరేళ్ళుగా దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిం దన్నారు. అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. వృద్ధులకు పింఛన్లు, పేద లకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఏకైక సీఎం జగన్ అని వెల్లడించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. యువతకు ఉపాధి కల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపు నేస్తం, అగ్రకులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పొరేషన్ల ద్వారా అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. సంక్షేమ పథకాలు ఏవైనా సరే కొనసాగాలంటే జగనే కావాలి జగనే రావాలని, అన్ని వర్గాలకు ఆపన్న హస్తం అందించి అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా నడుస్తున్న జగన్ అన్న మన కోసం మళ్ళీ రావాలని తాను కోరు కుంటున్నట్లు తెలిపారు. తన పాదయాత్రకు సంఘీ భావం తెలిపిన స్థానిక ఎమ్మెల్యేకి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత తాను ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన భరోసాలు అన్నింటినీ నెరవేర్చడానికి నవరత్నాలు రూపంలో సంక్షేమ పథకాలు అమలు జరిగిందన్నారు. ఇచ్చినటువంటి వాగ్దాలనే గాకుండా మిన్నగానే అమలు చేసారని గుర్తు చేశారు. ఏవైతే వాగ్దానాలు నెరవేర్చారో వాటిని ప్రజలకు తెలియజేస్తూ, ఎమ్మెల్సీ అయిన రఘురాజు సుమారుగా 820 కిలోమీటర్లు ప్రాదయాత్ర చేపట్టడం మిక్కిలి హర్షనీయమని, ఈ పాదయాత్ర దాదాపు 600 కి.మీలు పూర్తిచేసుకుని కావలి అసెంబ్లీ నియోజకవర్గమునకు చేరుకున్నటువంటి ఈ శుభసందర్భములో, ఆయనను అభినందిస్తూ మిగిలిన దూరమైన దాదాపు 220 కి.మీలు చేరుకోవడానికి భగవంతుడు ఆయనకు మనోధైర్యాన్ని, శారీరక బలాన్ని, సంపూర్ణ ఆరోగ్యమును చేకూర్చాలని తాను కోరు కుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో, స్థానిక నాయకులు 28వ వార్డు ఇంఛార్జి శ్రీ చెన్నుప్రసాద్ రెడ్డి, మండల నాయకులు మేడా రామకృష్ణారెడ్డి, మేడా శ్రీనివాసరెడ్డి, 16వ వార్డు నాయకులు పేరం వెంకటేశ్వరులు, నయాబ్ రసూల్, మండల కృష్ణారావు, అన్సర్ ఇతర ముఖ్య నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయరంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో నెట్టింది

టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో నెట్టివేసిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆరోపించారు. నగరంలోని ఒక ప్రైవేట్ హెూటల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. మిచౌంగ్ తుఫాను వలన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తడిసి ముద్దయిన ధాన్యాన్ని ప్రభుత్వం కోనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన 13 లక్షల కోట్ల బడ్జెట్ ఏమైందో చెప్పాలని, రైతులకు ఏం చేశారో అర్థం కాని ప్రశ్న గానే మిగిలిపోయింది అన్నారు. పర్యటనల పేరుతో కాలయాపన చేయకుండా ప్రతి రైతు వద్దకు వెళ్లి తమ నష్టపరిహారాన్ని అడిగి తెలుసుకోవాలన్నారు. ఎక్కడికి వెళ్లినా రైతు భరోసా కేంద్రాలు సరిగ్గా పనిచేయడం లేదన్నారు .అసలు రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయా అని ప్రశ్నించారు. రైతులకు పూర్తిస్థాయి నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కే ఏ నాయుడు, పతివాడ నారాయణ స్వామి నాయుడు, మహంతి చిన్నం నాయుడు, టిడిపి బీసీ సంఘం నాయకుడు కంది మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళల జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా క్రీడాకారులు

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్: గత నెల కర్నూల్లో జరిగిన 70వ రాష్ట్రస్థాయి మహిళల అంతర్ జిల్లా సీనియర్ కబడ్డీ పోటీల్లో జిల్లానుండి ప్రథమ స్థానం సాధించిన కె. రామలక్ష్మి, ఎం భువన జాతీయ జట్టుకు ఎంపికైనారు. వీరు ఈనెల 11 నుండి 15 వరకు పంజాబ్ రాష్ట్రంలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. వీరి ఎంపికపై జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగారావు, ప్రభావతి హర్షం వ్యక్తం చేశారు. పంజాబ్ రాష్ట్రంలో జరిగే పోటీల్లో వీరు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయాలన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కబ్జా చేసిన స్థలాన్ని ఐటిఐ కాలనీలో ఉన్న పేదలకు పంచాలి : సిపిఐ

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ పరిధిలో ఉన్న ఐటిఐ కాలనీశ్రీతీ ఆనుకొని ఉన్న జగనన్న లే అవుట్ లో అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట మాట్లాడుతూ ఇప్పటికే ఐటిఐ కాలనీలో ఉన్న ఇల్లు లేని పేదలకు వేరే దగ్గర ఇల్లు పట్టాలు ఇచ్చి. అధికార పార్టీ నాయకులకు సంబంధించిన బందు వర్గానికి ఐటిఐ కాలనీలో ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఐటిఐ కాలనీలో ఉన్న పేదలకు తీరని అన్యాయం చేశారని సందర్భంగా గుర్తు చేశారు. పట్టణంలో ఉన్న పలు ప్రభుత్వ స్థలాలను అధికార పార్టీ నాయకుల అండదండలతో కొంతమంది వ్యక్తులు కబ్జాలు చేశారని. అటువంటి వారిపై సంబంధిత అధికారులు ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే భూ కబ్జాదారులు ఎక్కువయ్యారని. చెరువుగట్లపైన అక్రమ కట్టడాలు నిర్మించి కొంతమంది వ్యక్తులు క్రయ విక్రయాలు దర్జాగాలి లిజరిపారని. భూ కబ్జాలపై స్థానిక ఎమ్మెల్యే గారికి పలుమార్లు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాలు ఇచ్చిన చర్యలు మాత్రం శూన్యమన్నారు. ఏదో మొక్కుబడిగా మున్సిపల్ రెవెన్యూ యంత్రాంగం సర్వేలు చేస్తున్నామని భూకబ్జాదారులపై ఎంతటి వారైనా విడిచి పెట్టమని పేపర్ ప్రకటనలే తప్ప పూర్తిస్థాయిలో ప్రభుత్వస్థలాలను కాపాడడంలో అధికార యంత్రాంగం మొద్దు నిద్రలో ఉండడం సిగ్గుచేటు అన్నారు. అక్రమ కట్టడాలపై రెవెన్యూ యంత్రాంగం దృష్టి సారించడం లేదని. ప్రస్తుతం చేపడుతున్న సర్వేలు అధికార పార్టీ నాయకుల కను సన్నల్లోనే జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

జాతీయ రహదారికి విద్యుత్ కాంతులు

విశాలాంధ్ర-జామి : మండల కేంద్రమైన జామిలోని గ్రీన్ ఫీల్డ్ హైవే ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి పనుల్లో భాగంగా విద్యుత్ దీపాలను అమర్చారు. హైవే రహదారితో పాటు జామి నుంచి ఎస్ కోట వెళ్లే రహదారిపై కూడా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అలాగే హైవే వంతెన కింద ఉన్న అమృత్ సరోవర్ గా ఎంపికైన చెరువు చుట్టూ అందంగా విద్యుత్ దీపాలను అలంకరించారు. ఆకర్షణీయమైన కాంతులతో ప్రయాణికులను ఈ విద్యుత్ వెలుగులు ఎంతోగానో ఆకట్టుకుంటున్నాయి.

ఏపీకి మరో ముప్పు... హెచ్చరించిన వాతావరణశాఖ!

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ ముప్పు పొంచి ఉందా..? తుపాన్ రూపంలో మరోగండం రానుందా..? అనే సందేహం తాజాగా వెంటాడుతోంది. ఎందుకంటే డిసెంబర్ 16న బంగాళాఖాతంలో ఉపరితల అవర్తనం ఏర్పడి..18వ తేదీకి అది అల్పపీడనంగా మారుతుందని వాతావరణశాఖ అధికారులు ఆదివారం వెల్లడించారు. ఇప్పటికే మిగ్ జాం తుపానుతో తీవ్ర నష్టాల్లో ఉన్న తమను మళ్లీ అగాధంలోకి నెట్టేయడం ఖాయమని రైతులు ఆందోళన చెందుతున్నారు.

12న వైసీపీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో ఆదివారం పత్రికా సమావేశం జరిగింది. విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టి కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 12న విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన చీపురుపల్లి నియోజకవర్గ జగనన్న కనెక్ట్ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం గరివిడి మండల కేంద్రం శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 3గంటలకు జరగనున్న నేపథ్యం లో చీపురుపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు జగనన్న వారియర్స్ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరారు. సమావేశమునకు ముఖ్యఅతిదులుగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పార్టి అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను), విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లానా చంద్రశేకర్ ఐ ప్యాక్ టీం హాజరవుతూరు అన్నారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లా పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, విజయనగరం జిల్లా సోషల్ మీడియా కొ కన్వీనర్ కెల్ల సురేష్, చీపురుపల్లి నియోజకవర్గ కన్వీనర్ బాలి మహేష్, చీపురుపల్లి నియోజకవర్గ కొ కన్వీనర్ శేషపు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

అవంతి ఇంజనీరింగ్ కళాశాల లో ఐదు రోజుల వర్క్‌షాప్

విశాలాంధ్ర-భోగాపురం: అవంతి ఇంజనీరింగ్ కాలేజీలోఇంజనీరింగ్ గ్రాఫిక్స్ మీద ఐదు రోజులు వర్క్ షాప్ నివహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.బీ.మురళి కృష్ణ తెలిపారు. డిసెంబర్ 12 నుండి 16 వరకు డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్, బేసిక్ సైన్స్ డిపార్ట్మెంట్ వారు నిర్వహిస్తున్నారని ఆయన తెలియచేశారు. ఈ సందర్భంగా పోస్టర్ విడుదల చేసారు. డీన్,ఆంధ్ర యూనివర్సిటీ డా.బీ.వీ.అర్.గుప్త ,ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్లు డా.కె .రాంజీ ,డా.ఎస్.నారాయణరావు, అకడమిక్ విజ్ఞాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డా.బీ.సతీష్, అవంతి మెకానికల్ ఫ్యాకల్టీ జి.రాము ఈ వర్క్ షాప్ నకు విచ్చేస్తారని అన్నారు. వృత్తిపరంగా సమర్థవంతమైనదిగా మారడానికి ఇంజనీరింగ్ డ్రాయింగ్‌లకు సంబంధించిన డైమెన్షన్, కన్వెన్షన్‌లు,స్టాండర్డ్స్ వంటి వివిధ కాన్సెప్ట్‌లతో ప్రారంభించేందుకు టీచింగ్ కమ్యూనిటీకి ప్రారంభకులకు శిక్షణ ఇవ్వడం.సాధారణ ఇంజనీ-రింగ్ భాగాలను అర్థం చేసుకోవడం, గీయడంపై జ్ఞానాన్ని అందించడం.,ఈ వర్క్‌షాప్ యొక్క లక్ష్యమని అన్నారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ డా.ఏ.చంద్ర శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఏ.అర్జున్, విభాగ అధిపతి లు పాల్గొన్నారు. ఈ కార్య క్రమాన్ని కన్వీనర్ లక్ష్మి శ్రామిక, కో కన్వీనర్ జే. అర్.జి.పట్నాయక్,ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి.రాము మెకానికల్ అధ్యాపకులు నిర్వహిస్తున్నారు.

పార్వతీపురం మన్యం

జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన ఈఈ పై చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే జోగారావుకు ఎపియుడబ్ల్యూజె వినతి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: విద్యుత్ ఉద్యోగుల అక్రమ బదిలీలపై వివరణ కోరిన జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన పార్వతీపురం విద్యుత్ శాఖ ఈఈ వి. వెంకట కిషోర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావును ఆయన క్యాంపు కార్యాలయంలో యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యూజె) యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలిశారు.. అనంతరం ఎమ్మెల్యే జోగారావుకు ఈఈ కిషోర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ శుక్రవారం పార్వతీపురం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద శాఖ పరమైన బదిలీలలో తమకు అన్యాయం చేశారని, యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ఆందోళన చేయడంతో విలేకరులు వార్త సేకరణ నిమిత్తం సంబంధించిన అధికారి ఇఇ వి. వెంకటకిషోర్ ను వివరణ కోరగా పత్రికా విలేకరుల పట్ల దురుసుగా ప్రవర్తించి, బయటకు పోవాలని నెట్టి వేసి గట్టిగా కేకలు వేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు. ఈఈ కిషోర్ విలేకరుల పట్ల ప్రవర్తించిన తీరును ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పార్వతీపురం మన్యం జిల్లా వినియోగ దారుల హక్కుల రక్షణ సంఘ సమావేశాన్ని జనరల్ సెక్రెటరీ మన్యం రామకృష్ణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఆహార భద్రత అధికారి వై.రామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని వినియోగదారుల సంఘం సభ్యులకు, ఫిర్యాదుదారులకు వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించారు. ఆహార కల్తీలను రోడ్ సైడ్ తినుబండారాలను తినరాదని పాలు వంటనూనె మొదలగునవి ఎలా కల్తీ చేస్తారో వివరించి తెలిపారు. ఈ సందర్భం గా జనరల్ సెక్రెటరీ రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరచుటకు నెలకు ఒక్కసారైనా మార్కెట్లోని సరుకులను ధరలను కల్తీలను ఎప్పటికప్పుడు పరీక్షించి వినియోగదారులను కాపాడవలసిందిగా కోరారు. సమావేశంలో జి. నవ్య అను ఆమె తన మోటార్ సైకిల్ ఒక లక్ష 12 వేల 200 చెల్లించినప్పటికీ అదనంగా 36,000 కట్టమన్నారని బండి డాక్యుమెంట్స్ ఇవ్వలేదని చేసిన ఫిర్యాదుపై సంబంధిత ఫైనాన్స్ వారికి వివరణ కోరుతూ నోటీసు జారీ చేశారు. సమావేశంలో సభ్యులు వారణాసి శ్రీహరి, వి.సన్యాసినాయుడు, ఎన్. మధు, తవిటిరాజు మాస్టర్, ఆర్కే శ్రీను పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో నిబంధనలను సడలించాలి..

- రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే రైతుల నుంచి కొనుగోలు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

పాడైన వరి చేనును పరిశీలిస్తున్న రైతు నాయకులు

విశాలాంధ్ర-పాలకొండ: మిచౌంగ్ తుఫాన్ ఫలితంగా పంటకు జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవ నష్టాన్ని గుర్తించి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంది. తుఫాన్ విడిచిపెట్టి మూడు రోజులు అవుతున్న పాలకొండ మండలం విపిరాజుపేట గ్రామంలో కౌలు రైతు బోనుల అంజిలయ నాలుగు ఎకరాలు పంట తుఫానుకు ముందు కోసి ఓవువేయగా పడిన వర్షానికి తడిసి ముద్దయిందని, అంతే కాకుండా పంటంతా మొలకలు వచ్చిందని, అయినా నేటికీ పంట నష్టాన్ని పరిశీలించుటకు అధికారులు వెళ్లకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళుతున్నట్టుగా ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పాలకొండలో జరిగిన విలేకరుల సమావేశంలో రైతు బోనెల అంజలయ్య విలేకరులకు తన గోడును వినిపించుకున్నారు. మన్యం జిల్లాలో తుఫాను ప్రభావం ప్రత్యక్షంగా పెద్ద ఎత్తున వర్షాలు లేకపోవచ్చు, కానీ జిల్లాలో లోతట్టు ప్రాంతాలైన పొలాలలో ఈ విధమైన పంట నష్టం జరిగిందన్నారు. సీతానగరం మండలం బూర్జ గ్రామంలో మక్కువ మండలంతో పాటు వీరఘట్ట మండలంలో చలివేంద్రి తదితరు గ్రామాల్లో కోసిన చేలు ఓవు దశలో ఉండగా వర్షాలుకు తడిసి ముద్దయిందన్నారు. కుప్పలు వేసిన పంట కూడా వర్షంతో పాడయ్యే అవకాశాలున్నాయని, మొలక రావటం, రంగు మారడం, ధాన్యం గుండయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారం బియ్యం సేకరణకు ఆటంకాలు ఏర్పడతాయని ఈ నెపం చూపి మిల్లర్లు ఆ నష్టాన్ని రైతులపై మోపి భారీగా దోచుకునే గత అనుభవాలు మర్చిపోలేమన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఆనాడు ప్రభుత్వం జాతీయ విపత్తుగా గుర్తించి ఎఫ్ సి ఐ నిబంధనలను సడలించి రైతుల నుంచి నేరుగా ధాన్య సేకరించి ప్రభుత్వమే రైతులకు డబ్బులు చెల్లించింది. కావున ఆ విధమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ఈనెల 28వ తేదీన ఉభయ జిల్లాల కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన జరుగుతుందని అప్పలనాయుడు తెలిపారు. మిచౌంగ్ తుఫాను ఫలితంగా పార్వతీపురం మన్యం జిల్లాలో కొమరాడ,జిఎం వలస, భామిని తదితర మండలాల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు లేక, ప్రతి పంట దెబ్బతిన్నది. కాస్తో కూస్తో పండిందంటే తుఫాను ఫలితంగా ప్రత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని కావున వరి పంటకు ఎకరాకు 50 వేలు, ప్రత్తి పంటకు ఎకరాకు రూ.75వేలు నష్టపరిహారం ఇవ్వాలని అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఈయనతోపాటు కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి, సంఘం జిల్లా సహాయ వావిలపల్లి రమణ మూర్తి, సంఘం నాయకులు బలగ లక్ష్మంనాయుడు, ఎందవ సూరిబాబు బాధిత రైతు బోనుల అంజలయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెలు బాగుంటేనే దేశం బాగుంటుంది

మన్య ప్రగతి చైర్మన్ గేదెల రవి

విశాలాంధ్ర-సీతంపేట: మన్య ప్రగతి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు, సంస్కృతి-సంప్రదాయాలు, గ్రామాల అభివృద్ధి మరియు మానవ సంబంధాలు పై 'గ్రామ దర్శిని - ప్రజా చైతన్య అవగాహనా కార్యక్రమం పల్లెలు బాగుంటేనే దేశం బాగుంటుంది - మహాత్మా గాంధీ స్ఫూర్తి తో ముందుకు కొనసాగడం జరుగుతుందని మన్య ప్రగతి చైర్మన్ గేదెల రవి తెలిపారు. బేబీనాయన (రాజు)నీ బొబ్బిలి కోటలో మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది.పాల్గొన్నా సభ్యులు దమయంతి నాయుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులుగా దాలి నాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి) పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా వంగల దాలి నాయుడు నియమింపబడ్డారు. విశాఖపట్నం ప్రేమ సమాజంలో ఆదివారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంలో భాగంగా జాతీయ మానవ హక్కుల కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్, జాతీయ వైస్ ప్రెసిడెంట్ కదిరి రాము ఆధ్వర్యంలో రాష్ట్ర మానవ హక్కుల కమిటీ సెమినార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురానికి చెందిన వంగల దాలి నాయుడును పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ ఉద్దేశం ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. అలాగే భావితరాలకు మానవ హక్కులు, వాటికి భంగం కలిగేటప్పుడు తీసుకోవలసిన చర్యలు తదితరు వాటిపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఏ విషయంలోనైనా మానవ హక్కులకు భంగం కలిగితే వారి వెంట నిలబడి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వంగల దాలినాయుడు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. పోరాటంతోనే హక్కుల సాధన సాధ్యమన్నారు. మానవ హక్కుల పై ప్రజలకు, యువత, మహిళలు, విద్యార్థులకు చైతన్యం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందిన జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

104 ఎంఎంయు వాహన ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సిటూ

విశాలాంధ్ర-బెలగాం: 104 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం 104 యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ అధ్యక్షులు డి. ఆనందరావు అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి సిహెచ్ ప్రసాద్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ 104 ఎంఎంయు వాహన ఉద్యోగులకు (డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్) ఉద్యోగ భద్రత కల్పించాలనీ, ముఖ్యమంత్రి 2019 అక్టోబర్ 10న ఇచ్చిన హామీ మేరకు నేరుగా కాంట్రాక్ట్/ఎపిసిఓఎస్ లో అబ్జార్బ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలుకై నేరుగా తన క్యాంప్ కార్యాలయంకు పిలిపించుకొని 104 సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపి, వేతనాలు పెంపు అమలుచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఎపిసిఓఎస్ ఏర్పాటుచేస్తుందని ఎపిసిఓఎస్‌లో నేరుగా అబ్జార్బ్ చేయాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న (ఎఫ్.పి.సి) ఫ్యామిలీ డాక్టర్ విధానం విజయవంతంగా నిర్వహించటంలో కీలక పాత్ర పోషిస్తున్న డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఉద్యోగులను ముఖ్యమంత్రి హామీ మేరకు నేరుగా కాంట్రాక్ట్/ఎపిసిఓఎస్ లో అబ్జార్బ్ చేసి ముఖ్యమంత్రి హామీ నెరవేర్చి ఉద్యోగులకు న్యాయం చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పర్యవేక్షణలో గతంలో వలె జిల్లా మేజిస్ట్రేట్ & కలెక్టర్, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి ఆధీనంలో 104 ఎంఎంయు సేవలను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా నిర్వహించేలా తగుచర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జిఓ నెం. 4459 ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలుచేయాలని, యాజమాన్యం చెల్లించాల్సిన ఎంప్లాయర్ కాంట్రిబ్యూషన్ అరబిందో యాజమాన్యమే చెల్లించాలని, డి.ఎస్.సి ఆర్ఓఆర్ ద్వారా నియమించబడిన సీనియర్ డ్రైవర్లకు ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు 0-5, 5-10, 10 సం॥ల సర్వీస్ పూర్తైన వారికి స్లాబ్ సిస్టం ఆటోమేటిగ్గా అప్‌లోడ్ చేయాలని 104లో పనిచేస్తున్న డిఇఓలకు వెయిటేజ్ మార్కులు కల్పించి ప్రభుత్వ నియామకాలలో ప్రాధాన్యత కల్పించాలని, బఫర్ డిఇఓ డ్రైవర్లకు ప్రతినెల వేతనంతో పాటు ట్రావెలింగ్ అలవెన్స్ చెల్లించాలని, ప్రస్తుతం చెల్లిస్తున్న దానికన్నా అదనంగా చెల్లించాలని, వాహనాలకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ సకాలంలో చేయించి ఉద్యోగులకు భద్రత కల్పించాలని, వాహనాల చిన్న చిన్న మరమ్మతులకు అడ్వాన్స్ పేమెంట్ ఇవ్వాలని, అలాగే డిఇఓ లకు స్టేషనరీకి సంబంధించి పేమెంట్ ఇవ్వాలని, అక్రమ బదిలీలు, తొలగింపులు చేసిన ఉద్యోగులను వెంటనే విధులకు తీసుకోవాలని, ప్రతినెల సక్రమంగా వేతనాలు చెల్లించాలని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగులకు రావలసిన ఇంక్రిమెంట్లు ఎరియర్స్ రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 104 ఎంఎంయూ డ్రైవర్లు డేటా ఏంటి ఆపరేటర్లు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉందాం

పదాల భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట: ఎన్నికల సమరానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని టిడిపి సీనియర్ నాయుకురాలు పదాల భూదేవి సూచించారు. ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పర్యటించి క్యాడర్ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా సీతంపేట మండలం లోని గిరులన్నీ చుట్టు ముట్టి ఎన్నికలకు సమాయత్తం చేశారు. యువత, మహిళలను గ్రూపులుగా విభజించి పరిధిలు అప్పగించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇటీవల ఎన్నికలు ఏ క్షణం లో వచ్చిన క్యాడర్ సిద్ధంగా ఉండాలని ఇచ్చిన పిలుపు మేరకు కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కార్తీకమాసంలో కిటకిటలాడుతున్న సీతానగరంలోని ఆలయాలు

విహార కేంద్రాలుగా జోగమ్మపేట, సీతానగరం, లచ్చయ్యపేట తోటలు

సువర్ణముఖి' ఉత్తరవాహిని' లో భక్తుల నదీస్నానాలు

ఆలయాల్లో కార్తీకమాస దీపోత్సవాలు

జోగమ్మపేట సాహితీ రిసార్టులో యువత సందడి

విశాలాంధ్ర-సీతానగరం: కార్తీకమాసం అంటే భక్తితోపాటు భుక్తి, విహారయాత్రలు, వనబోజనాలు, స్వాముల పూజలు,భజనలు, కీర్తనలు,పాటలు, సందడ వాతావరణం, పిక్నిక్ అందరికీ గుర్తుకు వస్తున్న సంగతి తెలిసిందే. కార్తీకమాసంలో అన్ని వర్గాల ప్రజలు కూడా పోటాపోటీగా ఆధ్యాత్మికతను కలిగి ఉండడంవల్ల ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతూ ఉంటాయి. కార్తీకమాసం తరువాతవచ్చే ధనుర్మాసం వరకు ఇటువంటి సందడి వాతావరణం స్పష్టంగా కనిపిస్తుంది. కార్తీక మాసంలో నదీస్నానం చేయడానికి భక్తులు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. నదులకు కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి స్నానాలు చేసి కార్తీకమాసంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన దీపాలను అరటిడొప్పలోపెట్టి భక్తి శ్రద్ధలతో పూజలుచేసి విడిచిపెట్టడం చేస్తారు. కార్తీకమాసంలో ఎక్కువమంది వేకువజామున నదిలో స్నానాలు ఆచరించి సమీపంలో ఉన్న శివుడిని దర్శించుకుంటే పుణ్యఫలం అధికముగా ఉంటుందనేది భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఉపవాసం ఉండి పూజలు నిర్వహించడం కార్తీక మాసంలో ఒక ప్రత్యేకతని చెప్పవచ్చు.నెల రోజుల పాటు రకరకాలుగా పూజలు చేస్తారు. దీంతోపాటు మండలంలో ఆలయాలకు ప్రక్కనే ఉండే సువర్ణముఖినది మిగిలిన నదులకు భిన్నంగా ప్రవహిస్తుంది. స్థానిక శ్రీవేణు గోపాలస్వామి, శ్రీలక్ష్మి నరసింహస్వామీ, శ్రీసువర్ణ ముఖేశ్వరస్వామి ఆలయాలకు దగ్గరలో ఉండే సువర్ణముఖినది దక్షిణం నుండి ఉత్తరానికి ప్రవహిస్తుంది. దీన్ని 'ఉత్తర వాహిని అని పిలుస్తారు. నదులు ఇలా ప్రవహించే సందర్భాలు తక్కువని, ఇటువంటి చోట్ల పర్వదినాలలో ఒకసారి స్నానాలు ఆచరించి, ప్రక్కనే ఉన్న దేవాలయాలను జీవితంలో ఒకసారి సందర్శించుకున్న వారికి ఎంతో మోక్షం లభిస్తుందని పురాణాలు,వేదాలు, ఇతిహాసాలు తెలియజేస్తున్నాయి. దీంతో పాటు ఈనదీ ప్రాంతాన్ని సందర్శన చేసిన చినజీయర్ స్వామి తదితర స్వామీజీలు కూడా చెప్పడం గమనార్హం. ఈనదీ ప్రక్కనే బొబ్బిలి రాజ వంశీయులు ప్రతిష్ట చేసిన

శ్రీవేణు గోపాల స్వామిదేవాలయం, పదేళ్ళ క్రితం ఇక్కడ కీర్తి శేషులు చెలికాని రాజశేఖర్ ప్రతిష్టచేసిన శ్రీలక్ష్మి నరసింహా దేవాల యాలు ఎల్లప్పుడూ భక్తు లతో కిటకిటలాడు తున్నా యి.

గత ఐదేళ్లుగా ఇక్కడ ఉన్న శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో ముడుపుల పూజలను అర్చకులు ఆధ్వర్యాన తొమ్మిది వారాల పాటు నిర్వ హించగా, వందలాదిమంది భక్తులు విచ్చేసి పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది వారాల పాటు ప్రతీ గురువారం స్వామికి ముడుపులు చెల్లిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతిన్నాయని భక్తులలో ప్రగాఢ విశ్వాసం నెలకొంది. దీనికి ఎదురుగా బారీ గరుత్మంతుడు విగ్రహం కూడా ఉండటం గమనార్హం. ఈ నదీ ప్రక్కనే ఉన్న శ్రీసువర్ణ ముఖేశ్వరస్వామి ఆలయం ఎల్లపుడూ భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఇక్కడ అర్చకులు నిర్ధిష్టమైన పూజా విధానముతో పూజలు చేయడం వల్ల భక్తుల అందరికీ ఈశ్వర అనుగ్రహం ఉంటుందని భక్తులు నమ్ముతారు.దీంతో పాటు ప్రధాన రహదారిపైగల శ్రీఆంజనేయస్వామి, శ్రీవిఘ్నేశ్వర స్వామి, శ్రీషిర్డీసాయి బాబా, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలు కూడా భక్తులతో కిటకిటలాడి ఉంటాయి. వీటితోపాటు లచ్చయ్యపేటలోని ఎన్సి ఎస్ చక్కెర కర్మాగార ఆవరణలో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవేంటేశ్వరస్వామి, శ్రీసత్యనారాయణ స్వామి, శ్రీ సీతారామలక్ష్మణ దేవాలయాలు కూడా ఎల్లపుడూ భక్తులతో కిటకిటలాడుతూ ఉంటాయి. వీటితో పాటు కాసాపేట, గుచ్చిమి, మరిపివలస, నిడగల్లు, తామరఖండి, బూర్జ, గెద్దలుప్పి తదితర గ్రామాల్లో కూడా ఆలయంలలో భక్తులు పాల్గొని పూజలు చేస్తారు. సోమవారం ఈశ్వరునికి అభిషేకం

చేయడం, ప్రతీ ఆదివారం త్రిమూర్తులకు పూజలు చేయడం స్పష్టంగా కనిపిస్తుంది. కార్తీక మాసంలో కార్తీక దీపోత్సవంలకు ఒక ప్రత్యేకతని చెప్పవచ్చును. దీన్ని ఆకాశ దీపంగా పిలుస్తారు. సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో దీన్ని వెలిగిస్తారు. పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని దీపాన్ని వెలిగించి మీదకు పంపిస్తారు.

విహార కేంద్రాలుగా....సీతానగరం మండల కేంద్రంలో గల శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణం, పక్కనే ఉన్న సువర్ణముఖి నదీతీర ప్రాంతం, లచ్చయ్యపేట, అంటిపేట, జోగమ్మపేట, గుచ్చిమి గ్రామాలు వద్ద రోడ్డు ప్రక్కనే వున్న తోటలు వన బోజనాలు, విహారకేంద్రాలుగా ఉన్నాయి. ఇక్కడ కార్తీక మాసంలో శని, ఆదివారాల్లో అన్నివర్గాల వారితో కిటకిట లాడుతూ కన్పిస్తాయి. జోగమ్మపేటలో ఏర్పాటు చేసిన రిసార్టువల్ల రెండు జిల్లాల ప్రజలు, యువతీ యువకులతో సెలవు దినాల్లో కిటకిట లాడుతూ అందరినీ ఉత్సాహ పరుస్తుంది. ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు నిర్వాహకులు ఏర్పాటుచేసిన పలు రకాల ఏర్పాట్లు అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఈరిసార్టులో ప్రకృతి అందాలను చూడటం, ఈ అందాలను వారి సెల్ ఫోన్లో బంధించడం ఇక్కడ ప్రత్యేకత. ఇక్కడ పెళ్లి ఫోటోలు తీసుకోవడానికి కూడా యువత ప్రాధానత్య ఇస్తున్నారు.దీంతోపాటు చెల్లం నాయుడువలస గ్రామంలోని విదేశీ పక్షుల విడిది కూడా ఒక విహార కేంద్రంగా చెప్పవచ్చును.సీతానగరం మండలంలోని సువర్ణముఖి నదీతీరాన్ని సందర్శనకు, జోగమ్మపేట రిసార్టు సందర్శనకు, సర్ణముఖి నదీప్రక్కనేఉన్న దేవాలయాల సందర్శనకు మూడు జిల్లాల ప్రజలతో పాటు ఒడిశానుంచి కూడా భక్తులు, పర్యాటకులు రావడం గమనార్హం. మూడురోజుల్లో కార్తీక మాసం పూర్తి కానుందని, ఈ నెల 17 నుండి జనవరి 14వరకు ధనుర్మాస మహోత్సవాలు జరుగుతాయని అర్చకులు తెలిపారు.

ప్రయాణికులలకు నరకం చూపిస్తున్న వరంగ రహదారులు

విశాలాంధ్ర-వంగర: గత నాలుగైదు రోజులుగా కురిసిన వర్షాలకు, భయంకరమైన బరువులతో చెరకు ట్రాక్టర్లు, లారీలు వెళ్ళటంతో మండలంలో రోడ్లు పూర్తిగా పాడై గోతులు మయంగా తయారై ప్రయాణీకులకు నరకాన్ని చూపిస్తున్నాయి. ఈ రోడ్డు,ఆ రోడ్డుఅని కాకుండా, రోడ్లన్నీ పూర్తిగా దమ్ము మల్లు లా తయారు కావటం వల్ల ప్రయాణీకులు ఇబ్బందులు వర్ణా తీతంగా ఉన్నాయి. మొత్తం గ్రామీణ రోడ్లు, తారు రోడ్లు అని కాకుండా అన్ని కూడా అతి దారుణంగా తయారయ్యాయి.ఈ అధ్వాహనంగా ఉన్నటువంటి రోడ్ల కు వరుణుని కటునించటం రోడ్లు భయంకరంగా నీటితో నిండపోయివాహనదారులకు ఏ గుమ్మి ఎంత లోతుగా ఉందో తెలియక ముఖ్యంగా టు వీలర్స్ ఇబ్బందులు అధికమై నడుం నొప్పి వస్తుందని ఆందోళన చెందు తున్నారు.దారుణంగా దెబ్బతిన్నరోడ్లు అడుగడునా గోతుల వల్ల దారుణంగా తయారు కావటం పట్ల ప్రయాణీకులు నరకయాతన అనుభవిస్తున్నారు.అంతే కాకుండా ప్రభుత్వం పై మండిపడుతున్నారు. ఇటు గ్రామీణ రోడ్లు కానీ,అటు తారు రోడ్లు, ఏరోడ్లు చూసినప్పటికీ అతిదారుణంగా తయారు కావటంతో వాహనదారులు, రాక పోకలకు భయపడుతున్నారు. ఇలాంటి నరకమైన రోడ్ల మీదుగా గతంలో ఎన్నడూ ప్రయాణించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులు పై మండి పడుతున్నారు. నిత్యం రాకపోకలకు అనువుగా వుండవలసిన రోడ్లను పూర్తిగా ఇటు సంబంధిత అధికారులు కానీ, అటు ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల రోడ్లు ఆకారంకోల్పోయాయి.పూర్తిగా రోడ్లను గ్రామ,గ్రామాలకు వెళ్ళవలసిన, అదేవిధంగా బస్సులు తిరుగుతున్న రోడ్లు, ఏ రోడ్లను చూసినప్పటికీ అన్నీ పూర్తిగా గోతులుతో నిండి పోయాయి.ఇలా తయారైన రోడ్లు మీదుగా, వేరే ఇతర గత్యంతరం లేక తప్పని సరి పరిస్థితుల్లో ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పటం లేదని రోడ్లు దుస్థితి ప్రభుత్వం, ప్ర?తప్పటం లేదని రోడ్లు దుస్థితి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పై ప్రయాణీకులు, ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. ఏదో కొద్దో, గొప్పోఒకటి అర రోడ్లు కొంతలో, కొంత తారు, గ్రామీణ ప్రాంత రోడ్లు కూడా వర్షాలు మొదలు కాక ముందు ఎంతో కొంత ఫరావాలేదనిపించి నప్పటికీ, ఐటీవలగా కురుస్తున్న వర్షాలకు అతిదారు ణంగాతయారైయ్యాయి.పూర్తిగా పొలంలో కెల్లే గోర్జలనుతల పిస్తున్నాయి కొన్ని రోడ్లు. ఎక్కడ ఏ బండి జోకర్లుపాడై తాయో,ఎక్కడ ఏ బండి నిలబడిపోతుందో,ఏప్రయాణీకుని నడ్డి విరుగు తుందో తెలియని పరిస్థితిలో దర్శన మిస్తున్నాయి. ముఖ్యంగా రాజాం నుండి బాగింపేట తారు రోడ్డు మొత్తం పూర్తిగాపాడై అడుగడుగునా గోతులు,గోర్జలాతయారైంది. దీనిమీదుగానే బాగింపేట బస్సు,టు వీలర్లు ప్రయాణిస్తుండటం బతికుండగానే నరకాన్ని చూస్తున్నారు. అంతే కాకుండా రాజాం నుండి కింజంగి రోడ్డు, వంగర నుండి పార్వతీపురం, రాజాం నుండి వంగర తారు రోడ్లు దుస్థితి ఇదేపరిస్తితి లో ఉండటం వల్ల ఎక్కడ ఏ వాహనం ఎ టు కూలుతుందో తెలియని పరిస్థతుల్లో ఉన్నాయి. ఇక గ్రామీణ రోడ్లలో మద్దువలస నుండి నీలయ్య మీదుగా కింజంగి, మరువాడ,కొత్త మరువాడ,కొత్త మరువాడ, శీతాదేవిపురం, తదితర గ్రామాల వారు వంగరమండల కేంద్రానికి చేరాలంటే తక్కువ సమయంలో చేరుకోవటానికి ఈ గొర్జలా తయారైన రోడ్డు మీదగా ఎన్నో ఇబ్బందులు కోర్చి రాకతప్పదు. అంతేకాకుండా కొట్టిశ, లక్ష్మింపేట గ్రామం నకు గతంలో వేసిన రోడ్లుపూర్తిగా పాడైన ప్రయాణీకులకు నరకాన్ని చూపిస్తున్నాయన్నఅరోపణలున్నాయి. అంతేకాకుండా మెట్ట మగ్గూరు నుండి నాగావళి నది ఒడ్డుకు,శివ్వాం గ్రామంనకు వెళ్లే రోడ్డుఅడుగుకు రెండేసి గోతులు మయంగా తయారు కావటం,వీటికి తోడుగా భంకరమైన చెఱకు లోడ్లు నిబంధనలకు విరుద్ధంగా ఈ రోడ్లు మీదుగావెల్లటం తో వల్ల రోడ్లన్నియు పూర్తిగా ఆకారం లేకుండా తయారవు తున్న ప్?పూర్తిగా ఆకారం లేకుండా తయారవుతున్న ప్పట కీ ఎవ్వరూ కనీసం పట్టించుకోక పోవటం తో రోడ్లు నాశనం కానున్నాయని చెప్పక తప్పదు. ఇలాంటివాటి వల్ల రోడ్లు పూర్తిగా పాడై ఎన్నో ఇబ్బందులు పడుతున్నప్పటికీ,రోడ్లను ఎవరూ పట్టించుకోవటం లేదని ప్రజలు మండి పడుతున్నారు. రోడ్లుకు మరమ్మతు లు చేపట్టి ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రాష్ట్ర నాయకత్వం స్వార్థ ప్రయోజనాలతో నకిలీ రథయాత్ర

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా చలామణి అవుతున్న లాక వెంగళరావు, వెలగాల నూకాలమ్మ పోకడను ఖండిస్తున్నామని బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు ఇప్పిలి వెంకటరామారావు యాదవ్. అన్నారు ఆదివారం బీసీ సంఘం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చోడిఆదినారాయణ, రామారావు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం స్వార్థ ప్రయోజనాలతో నకిలీ రథయాత్ర చేస్తుందని ఆరోపించారు. ఈ నకిలీబీసీ రథయాత్ర వల్ల బీసీ ప్రజలకు ఎటువంటి లాభం లేదని తెలిపారు. బీసీలు పేరుతో రాజకీయ నాయకుల దగ్గర పైసలు కోసం పదవుల రాబట్టుకోవడానికి రాష్ట్ర సంఘ నాయకులకు ఉపయోగ పడుతుందని తెలిపారు. జిల్లాలో సుమారు 40 కులాలు ప్రజలు ఉన్నప్పటికీ ఏ కులాన్ని కూడా పరిగణలోకి తీసుకోకుండా ఒక కులాన్ని బీసీ సంఘంగా చూపెట్టి పదవులు రాబట్టుకోవడం కోసం ప్రయత్నం చేయడం లాక వెంగళరావు, ఎలగాపు నూకాలమ్మ లాంటి నాయకులకు చెల్లితుందని విమర్శించారు. ప్రతి ఎలక్షన్ ముందు పైసల కోసం పదవుల కోసం బస్సు యాత్రలు, రథయాత్రలు చేయడం రాష్ట్ర నాయకులకు పరిపాటిగా మారిందని ఆరోపించారు. గత పది సంవత్సరాల నుండి బీసీల పట్ల, బీసీలు హక్కుల పట్ల అలుపెరగని పోరాటం చేసిన గదుల వెంకట్రావుని బీసీ సంఘం నుంచి తొలగిస్తామని చెప్పడం వీరి దివాలా కోరుతనానికి నిదర్శనమని అన్నారు. గత దశాబ్ద కాలంలో బీసీలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందు వరసలో నిలబడినటువంటి అధ్యక్షుడిని తొలగించడం చాల హేయమైన చర్య. అన్నారు .దందాలకు పైసలకు పదవులకుఆశపడి బీసీ సామాజిక వర్గాన్ని రాష్ట్ర నాయకులు వెంగళ రావు వెలగాపు నూకాలమ్మతాకట్టు పెట్టడాన్ని జిల్లా బీసీ కార్యవర్గం బీసీ ప్రజలు ఖండిస్తున్నామన్నారు ఇప్పటికైనా రాష్ట్ర నాయకులకు తాము చేసిన తప్పుని తెలుసుకుని సరైన మార్గంలో ప్రయాణం చేస్తే తప్ప బీసీ ప్రజలు చేతుల తీవ్ర పరాభవము ఎదుర్కోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యల ఈశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, దువ్వ అప్పారావు, మొదలు నాయకులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలోని ఉడా కాలనీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం కోట్ల సీతా మహాలక్ష్మి సన్యాసప్పలనాయుడు సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. పట్టణంలోని కంటోన్మెంట్, ఉడా కాలనీ, కాళీఘాట్ కాలని, అయ్యన్నపేట, బబ్బాదిపేట, సాలిపేట, దుప్పాడ తదితర ప్రాంతాల నుంచి ఆరోగ్య సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరాన్ని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కోట్ల సుగుణాకర రావు వెంకటలక్ష్మి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుగుణాకర రావు మాట్లాడుతూ తన వంతుగా పేదలకు ఉచిత వైద్యం, విద్య అందించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో ఊపిరితిత్తుల స్పెషలిస్ట్ డాక్టర్ పి.శివరామకృష్ణ, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె.వి మురళీ మోహన్, లేప్రోస్కోపిక్ జనరల్ సర్జన్ ఈ.నవీన్, జనరల్ సర్జన్ పేడాడ శ్రవంతి పాల్గొని ఆరోగ్య సమస్యల పై వచ్చిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ కమిటీ కార్యదర్శి, గురుస్వామి కందాళ సాయిబాబా, కుటుంబ రావు, మెడికల్ లేబరేటరీ నిర్వాహకులు జి సూర్యనారాయణ, బీసీ సంఘం నాయకులు కెల్ల శ్రీనివాస్, జమ్ము రామకృష్ణ, బొబ్బాది చంద్రునాయుడు, తోటపల్లి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆటోడ్రైవర్లతో ట్రాఫిక్ ఎస్ఐ ఏఎమ్ రాజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ ఇన్ గేటు వద్ద ఎక్కువగా ఆటోలు నిలిపి, ఇతర వాహనాల రాకపోకలకు విఘాతం కలిగిస్తున్నారని, అదే విధంగా ఆటో స్టాండ్ల వద్ద షాపులకు ఎదురుగా లెక్కకు మించి ఆటోలను నిలపడం వల్ల ప్రజలకు, షాపులకు వెళ్ళే వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు. కావున, ఆటో డ్రైవర్లు వివేకంతో వ్యవహరించాలని, ఆటో స్టాండుల వద్ద క్రమంలో తక్కువసంఖ్యలో ఆటోలను నిలుపు కోవాలని సూచించారు. అదేవిధంగా ఆర్టీసి కాంప్లెక్స్ ఎదురుగా, ఇన్ గేటు వద్ద ఆటోలను నిలపకుండా చూడాలన్నారు. ఎం.వి. నిబంధనలు పాటించాలని, పరిమితసంఖ్యలో ప్రయాణికులను అనుమతిం చాలని, లైసెన్స్, సి.బుక్, ఇన్సూరెన్స్ వంటి ధృవపత్రాలు తమ వెంట తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమించినా, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగించినా కఠిన చర్యలు తప్పవని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు.

ఉచిత కంటివైద్య శిబిరంకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర -సీతానగరం: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది.డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా అవ్వతాతలకు వెలుగు నివ్వడానికి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం ఆధ్వర్యంలో, జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో అన్నికంటి వ్యాధులకు ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించారు. శుక్లము ఆపరేషన్కు ఎంపికైన నిరుపేదలకు డాక్టర్ సలహా మేరకు కాటరాక్ట్ శస్త్ర చికిత్స అమర్చి ఉచితంగా ఆపరేషన్ చేయడానికి వారిని తరలించారు.కంటిమీద కండ్ల, మెల్లకన్ను సరిచేయుట, మరియు కంటి శుక్లాలు ఉన్న పెద్దలకు, పిల్లలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితముగా ఆపరేషన్ చేయబడునని తెలిపారు. ఈ శిబిరంలో స్థానిక పీహెచ్సీ సిహెచ్ఓ ఎస్.వెంకట రమణను, సహాయస్ఫూర్తి ఫౌండేషన్ కు చెందిన సాయికుమార్, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

త్రినాద్ ఆలయం వద్ద అన్న సమారాధన

దీపారాధన కార్యక్రమానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-పాచిపెంట: మండల కేంద్రమైన పాచిపెంటల్లో త్రినాధ్ ఆలయం వద్ద ఆలయ కమిటీ నిర్వాహకులు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి త్రిమూర్తుల ఆలయానికి వచ్చిన భక్తులు తోపాటు పరిసర ప్రాంత ప్రజలు వచ్చి స్వామివారి అన్న ప్రసాద తీర్థాలను స్వీకరించారు. ఉత్తరాంధ్రలో వెల సిన ,ఏకైక త్రిమూర్తుల ఆలయం కావడంతో నియోజకవర్గంలో మహిళలు భక్తులు త్రినాధ్ స్వామిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండి భక్తులు బారుల తీశారు. మండు ఎండను లెక్కచేయకుండా భక్తులు వృద్ధులు స్వామివారిని దర్శించుకుని అనంతరము ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ప్రతి ఏడాది ఏడాది ఈ ఆలయం వద్ద కార్తీక మాసంలో అన్న సమారాధ కొంతమంది భక్తులు సహాయం తో ఏర్పాటు చేస్తారు. కార్తీక మానం కావడంతో సుమారుగా నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల నుండి భక్తులుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఆలయం సహజ సిద్ధంగా బ్రహ్మ విష్ణు మహేశ్వరులు విగ్రహాలు శతాబ్ద కాలం క్రితం రాజులు టైంలో ఈ విగ్రహాల ల లభ్యమైనట్లు చరిత్ర చెబుతున్నది. కార్తీక మాసంలో ప్రతి ఆదివారం ఇతర జలాల నుండి జిల్లాల నుండి మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకునేందుకు పాచిపెంట త్రినాధ్ స్వామి ఆలయానికి విచ్చేస్తుంటారు. దీపారాధన కార్యక్రమానికి కూడా భక్తులు కోటేస్తారు.

వీలుపర్తిలో బిఎస్ ఎన్ ఎల్ టవర్ మంజూరు చేయాలి

గ్రామ టీడీపీ నాయకుడు గోకేడ నాగభూషణం వినతి

సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వీలుపర్తి పంచాయతీలో నాలుగు గిరిజన గ్రామాలతో పాటు మరో నాలుగు శివారు గ్రామాలుండగా సెల్ఫోన్ల నెట్వర్క్ అందుబాటులో లేక ప్రజలు తీవ్రంగా సతమతమవున్నారని ప్రభుత్వ రంగంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ లేదా ప్రైవేట్ సెక్టార్ లోని ఏ నెట్వర్క్ టవర్ నైనా మంజూరుచేసి ప్రజావసరాలను తీర్చాలని కోరుతూ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గోకేడ నాగభూషణం కోరారు. శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా వీలుపర్తికి విచ్చేసిన కేంద్ర రైల్వే మరియు టెలికం శాఖామంత్రి అశ్విని వైష్ణవ్ కు ఆయన వినతిపత్రం సమర్పించారు. వేదికపై ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తదితరులు ఆ వినతిపత్రాన్ని స్వీకరించి విషయం అడిగితెలుసుకొని రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నరసింహారావు ద్వారా మంత్రికి సమర్పించగా ఆంగ్లంలో ఉన్న వినతి పత్రాన్ని చదివి సానుకూలంగా స్పందించారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

104 జిల్లా మేనేజర్ దుర్గాప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని 104 జిల్లా మేనేజర్ పి.దుర్గాప్రసాద్ సుచించారు. మన్యం జిల్లాలోని పలుచోట్ల ఆయన 104 వాహనాలలో ఆకస్మికతనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వాహనాలతో వైద్య పరీక్షలు నిర్వహించే గ్రామాలకు సిబ్బంది చేరుకొని ప్రజలకు వైద్యసేవలు అందించాలని సూచించారు. అనంతరం 104వాహనాల యొక్క ఫిట్నెస్, రికార్డుల నిర్వహణ, వాహనాల శుభ్రత పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

40 మంది మహిళలకు, వృద్ధులకు రగ్గులు, స్టీల్ గ్లాసులు పంపిణీచేసిన మానవతావాది కృష్ణమూర్తి



విశాలాంధ్ర-బెలగాం/కొమరాడ: తన జీవితంలోని తన సంపాదనలో ప్రతీ నెలా కొంతభాగం సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలకు పేదలను, అనాధులను ఆదుకు నేందుకు పోలీస్ శాఖలో పనిచేస్తున్న కృష్ణమూర్తి గత కొన్నేళ్లుగా చేస్తున్న సేవలను అంతా అభినందించాలి. స్వార్థం పెరిగి నా అనే భావన తప్ప కృష్ణమూర్తి వంటివారు చాలా చాలా తక్కువమంది మాత్రమే సమాజం గూర్చి ఆలోచన చేస్తున్నారన్నది. యదార్థం. పోలీస్ శాఖలో వృత్తిపరంగా పార్వతీపురం పట్టణ పోలీస్స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ (1273) గా పనిచేస్తున్న కె. కృష్ణమూర్తి వృద్ధమిత్రగా, సేవాకర్తగా ఉండి ప్రతీనెల తనజీతంలో కొంతభాగం సేవా కార్యక్రమాలు నిర్వహణకు ఖర్చు చేస్తున్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివారం కొమరాడ మండలం పాలెం పంచాయతీ రావికోన గిరిజన గ్రామంలో 40 మంది మహిళలకు వృద్ధులకు రగ్గులు, స్టీల్ గ్లాసులు ఆ గ్రామ పెద్దలు అయినటువంటి పువ్వుల పత్తి, బిడ్డిక వెంకట్రావు, పల్లా సురేష్, కిల్లక లక్ష్మి, తోయకి తింపలి సమక్షంలో అందజేశారు. ప్రతీనెలలో మారుమూల ప్రాంతాల్లో కృష్ణమూర్తి చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయం.

పలు గ్రామాల్లో బాబు భవిష్యత్ కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని పలుగ్రామాల్లో బాబు భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.సంగమవలస గ్రామపంచాయతీ చొక్కాపువానివలస గ్రామంలో, జమ్మిడివలస, అంటివలస తదితర గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమంను నిర్వహించారు.ఈకార్యక్రమంలో టీడీపి అధ్యక్ష, కార్యదర్శులు బోను దేవీ చంద్రమౌళి, జి.చంద్రమౌళి, గొట్టాపు వెంకటనాయుడు, భాస్కరరావు మాస్టారు, మాజీ ఎంపీటీసీ సత్యం, గౌరునాయుడు, అమరాపు రామకృష్ణ, బడే సింహాచలం, బడే శ్రీనివాసరావు,గంట కృష్ణారావు, అల్లు నరసింహనాయుడు, పెనుగంటి పారిసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ తారకేశ్వరరావు సేవలు అభినందనీయం

వైసీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట ఎస్.ఐగా విధులు నిర్వహించిన జె.తార కేశ్వ రరావు సేవలు అభినందనీయమని వైయస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, ఎస్.కోట ఉప సర్పంచ్ మోపాడ కుమార్ అన్నారు. ఎస్.కోట సుబ్బ రామిరెడ్డి కల్యాణ మండపంలో విజయనగరం బదిలీపై వెళ్లిన ఎస్.ఐ తారకేశ్వరరావుకి శనివారం రాత్రి పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ క్రైమ్ లేకుండా ఎస్.ఐ చర్యలు తీసుకోవడాన్ని కొనియాడారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ ఉండేది, తప్పు చేసేందుకు యువకులు, ప్రజలు భయపడేవారన్నారు. పుణ్యగిరి ట్రస్ట్ బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ దారగంగమ్మ ఉత్సవం, పుణ్యగిరిలో మహా శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేస్తుందంలో ఎస్.ఐ తారకేశ్వరరావు సేవలను కొనియాడారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిక్రిష్ణ మాట్లాడుతూ ఎస్.ఐ తారకేశ్వరరావు హయాంలో ఇటు మోటారు కార్మికులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవితాలు కొనసాగించారని, అలాగే కర్షకులు, కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిం చారని గుర్తు చేశారు. ఇక ఆటో కార్మికులకు ఎటువంటి అన్యాయం లేకుండా తమ పనితీరు కనబరిచారని కొనియాడారు. న్యాయవాదుల సంఘ కార్యదర్శి డబ్ల్యు.ఎస్. శర్మ మాట్లాడుతూ మీ రెండేళ్ల హయాంలో ఎస్.కోట మండల ప్రజలందరూ సుఖ శాంతులతో ఉన్నారని, పోలీసు స్టేషన్ కు వచ్చిన బాధితులకు న్యాయం చేసారన్నారు. అలాగే రెండు సార్లు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రతిభా అవార్డులు అందుకున్నారని, గంజాయి, నాటుసారా వంటివి కట్టడి చేశారన్నారు. ఈ సన్మానంలో సీపీఐ నాయకులు కుమార స్వామి, మోపాడ మధు, టీడీపీ నాయకులు వసంత సత్యారావు, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, వేమలి జగదీష్, ఎంపీటీసీలు, నాయకులు అప్పలసత్యం, సూరప్పారావు, ఆటో, మోటారు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పాచిపెంట ఎస్సైగా నారాయణరావు



విశాలాంధ్ర-పాచిపెంట: పాచి పెంట పోలీస్స్టేషన్ ఎస్ఐగా పి. నారాయణ రావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ స్టేషన్లో పనిచేసిన ఎస్సై ప్రకృద్దిన్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో పార్వతిపురం పోలీస్ స్టేషన్ లో పనిచేసిన నారాయణరావు ను పాచిపెంట ఎస్సైగా ఉన్నతాధికారులు బదిలీ చేసినట్లు ఆయన తెలిపారు. మండల ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరించేందుకే నిరంతరము కృషి చేస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా నిషేధ పదార్థాలు, అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీస్ వారికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ఔదార్యం చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి

విశాలాంధ్ర -కొమరాడ: ఆదివారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వృద్ధ మిత్ర కోఆర్డినేటర్, హెడ్ కానిస్టేబుల్ కె. కృష్ణమూర్తి తన నెలవారీ జీతంలో ప్రతీ నెల సగంపేదల అవసరం కోసం ఖర్చు చేస్తున్న సంగతి తెలిసిందే. మండలం, పాలెం పంచాయతీ, రావికోన గిరిజన గ్రామంలో చలికాలం దృష్టిలో పెట్టుకుని 40మంది మహిళలకు వృద్ధులకు దుప్పట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామ పెద్దలు పువ్వల పత్తి, బిడ్డిక, వెంకట్రావు, పల్లా. సురేష్, కిల్లక లక్ష్మి, తోయక తింపలి సమక్షంలో అందజేశారు. అనంతరం ప్రతీ నెల వారీ జీతంలో సగం డబ్బులు మానవతా దృక్పథంతో పేదల కోసం ఖర్చుచేయడం ఒక గొప్ప విషయమన్నారు. గ్రామంలో ప్రజలు కృష్ణమూర్తికి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయకులు వేమకోట వీధికి చెందిన, ఆగూరి రాజు పాల్గొన్నారు.

టిడిపి గెలుపు కోసం అందరూ కృషి చేయాలి

నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట: మండలం కిల్లాడ గ్రామ పంచాయతీ పరిధిలో గల జగ్గడ గూడ,అప్పన్న గూడ,చింతామను గూడ, దంజుపాయి, గిరిజన గ్రామాలలో పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యం లో ఇంటింటికి వెళ్లి షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ అంశాలును వివరిస్తూ ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబునాయుడు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడునని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో పరిపాలన సక్రమార్గంలో ఉండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మళ్లీ రావాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఎంపీటీసీ ఆరిక సువర్ణ,భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారకర్త తోయిక సంధ్యారాణి, సవర సోదంగి,ఆరిక ఆనంద్,యూనిట్ ఇంచార్జ్ బిడ్డిక ప్రవీణ్ సాయి, మూటక భరత్ రాజ్, ఆరిక వరలక్ష్మి, పాలక శంకర్, ఆరిక మాణిబాబు, ఊయక నాగేష్ కుమార్, మండల ముఖ్య నాయుకులు గ్రామపెద్దలు మహిళలు ముఖ్యలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందుచేత

విశాలాంధ్ర- పార్వతీపురం టౌన్: పురపాలక సంఘంలోని 4వ వార్డుకు చెందిన పంటల శ్రీనివాస్ అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో నడుముకి శస్త్ర చికిత్స చేసుకుని ఆర్థికంగా చితికిన వారి కుటుంభానికి స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు కృషితో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు కాబడిన 1లక్షల రూపాయలు చెక్కును బాధితుడు శ్రీనివాస్ కు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టంలో ఉన్న మిమ్మల్ని అక్కున చేర్చుకున్న గౌ, సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని మీరు జాగ్రత్తగా ఉండి సీఎం జగన్ కు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పక్కన అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ స్థానిక వార్డు కౌన్సిలర్లు కోరాడ శ్రీనివాసరావు ఎస్ లావణ్య, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.